బీఎస్సీ ఫుడ్‌సైన్స్ కోర్సు ప్రారంభం

వేములవాడ రూరల్, మే 23: అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలో ఈ సంవత్సరం నుంచి బీఎస్సీ ఫుడ్ సైన్స్ కోర్సును ప్రారంభిస్తున్నామని ప్రిన్సిపాల్ శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వం ఈ విద్యా సంవత్సరం నుంచి కొత్త కోర్సు బీఎస్సీ (ఫుడ్ సైన్స్, క్వాలిటీ కంట్రోల్) ను మంజూరు చేసిందన్నారు. ఆన్‌లైన్ దోస్త్‌లో ఈ కోర్సును విద్యార్థులు ఎంపిక చేసుకోవచ్చని, అగ్రహారం డిగ్రీ కళాశాలను విద్యార్థులు ఎంపిక చేసుకోవాలని కోరారు.

వసతులు కల్పించాలి

బోయినపల్లి, మే 23: ఉపాధిహామీ కూలీలకు పని ప్రదేశంలో కనీస వసతులు కల్పించాలని ఎంపీడీవో జయశీల కోరారు. మండల కేంద్రంతోపాటు కోరెం, బూర్గుపల్లి, మల్కాపూర్ గ్రామాల్లో గురువారం ఉపాధిహామీ పనులను ఆమె పరిశీలించారు. మండుటెండలను దృష్టిలోని ఉంచుకొని కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించాలని ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచించారు. ఆమె వెంట ఎంపీవో గంగాతిలక్, తదితరులు ఉన్నారు.

సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ

ఎల్లారెడ్డిపేట, మే 23: సీసీ కెమెరాలతో నేరాలను నియంత్రించవచ్చని ఎస్సీ అఖిల్ మహాజన్ పేర్కొన్నారు. గురువారం ఆయన మండల కేంద్రంలో అశ్విని దవాఖానలో ఎండీ అభినవ్ సహకారంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ప్రారంభించి, మాట్లాడారు. వేసవిలో చోరీలు జరుగుతున్నందున గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. అపరిచితులు తిరిగితే డయల్ 100కి కాల్ చేయాలన్నారు. ఇక్కడ డీఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి, సీఐ శ్రీనివాస్‌గౌడ్, ఎస్ఐ రమాకాంత్, మెడికల్ అసోషియేషన్ ప్రతినిధి ఆంజనేయులుగౌడ్ ఉన్నారు.

పండుగ చేసుకుంటే పరేషాన్ చేసిన్రు..

ఎల్లారెడ్డిపేట, మే 23: మండల కేంద్రంలోని గిద్దచెరువు గట్టుపై ఉన్న మైసమ్మ పండుగ చేసేందుకు ఫీల్డ్ అసిస్టెంట్ నరేశ్ కూలీల వద్ద బలవంతంగా డబ్బులు వసూలు చేస్తున్నారని, అలాగే చెరువులోని మట్టిని అమ్ముకుంటున్నాడని కాంగ్రెస్ నాయకుడు గుర్రపు రాములు సోషల్ మీడియాలో ఆరోపణలు చేశాడు. ఈ విషయమై ఉపాధి కూలీలను వివరణ కోరగా, పని చేసే క్రమంలో ఎలాంటి ప్రమాదం జరుగకుండా ఏడాదికోసారి తలాకొంత పోగు చేసుకుని మైసమ్మ తల్లి పండుగ జరుపుకొంటామని తెలిపారు. ఇలాంటి వేడుకపై కాంగ్రెస్ నేత ఆరోపణలు చేయడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే ఫీల్డ్ అసిస్టెంట్ నరేశ్‌ను వివరణ కోరగా, చెరువులోని మట్టిని విక్రయించినట్లు వస్తున్న ఆరోపలు అవాస్తవమన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★ ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. Ph: 8977639662 / 8977639663.
NT-327722-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

క్రీడలతో ఉజ్వల భవిష్యత్

- ఎస్సీ అఖిల్ మహాజన్
- 'దోస్త్ మీట్'లో క్రీడాపోటీలు ప్రారంభం

సిరిసిల్ల రూరల్: తంగళ్లపల్లిలో వాలీబాల్ ఆడుతున్న ఎస్సీ అఖిల్‌మహాజన్

ఎల్లారెడ్డిపేట: దోస్తీ మీట్‌లో మాట్లాడుతున్న ఎస్సీ అఖిల్‌మహాజన్

చందర్తి: క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఏఎస్సీ చంద్రయ్య

రాజన్న సిరిసిల్ల, మే 23 (నమస్తే తెలంగాణ)/ తెలంగాణచౌక్/ ఎల్లారెడ్డిపేట: యువత చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ఎస్సీ అఖిల్ మహాజన్ పేర్కొన్నారు. యువత క్రీడల్లో గెలుపు ఓటములను సమానంగా స్వీకరించి, స్వీయ క్రమశిక్షణను అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో దోస్తీ మీట్-2024 కార్యక్రమంలో భాగంగా కబడ్డీ, వాలీబాల్ పోటీలను గురువారం ఆయన ప్రారంభించారు. జిల్లా కేంద్రంతోపాటు ఎల్లారెడ్డిపేట, తంగళ్లపల్లి మండలాల్లో క్రీడా పోటీలను ప్రారంభించి, మాట్లాడారు. యువత వ్యసనాలకు బానిసై, బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా జిల్లాలో యువతను క్రీడల్లో ప్రోత్సహించేందుకు, మాదకద్రవ్యాలతో కలిగే అనర్థాలపై అవగాహన కల్పించేందుకు జిల్లా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో దోస్తీమీట్-2024లో క్రీడలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండల స్థాయిలో గెలుపొందిన జట్లకు జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం ఉందన్నారు. యువత చదువుతోపాటు అన్ని రంగాలలో రాణించాలన్నారు. ఇక్కడ డీఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి, సీఐలు రఘుపతి, సదన్‌కుమార్, శ్రీనివాస్, ఎస్ఐలు సుధాకర్, రమాకాంత్ ఉన్నారు.

క్రీడల్లో రాణించాలి: ఏఎస్పీ

రుద్రంగి, మే 23: గ్రామీణ ప్రాంత యువకులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ఏఎస్పీ చంద్రయ్య సూచించారు. గురువారం ఆయన మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో దోస్తీ మీట్ కార్యక్రమంలో భాగంగా మండల స్థాయి కబడ్డీ, వాలీబాల్ టోర్నమెంట్ పోటీలను ప్రారంభించారు. ఇక్కడ చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ అశోక్, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

గంభీరావుపేట, మే 23: క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని సీఐ శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని కేజీ టూ పీజీ మైదానంలో దోస్తీ మీట్‌లో భాగంగా వాలీబాల్, కబడ్డీ పోటీలను ప్రారంభించారు. ఇక్కడ ఏఎస్ఐ బాపు, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు హమీద్ ఉన్నారు.

దేశ భవిష్యత్ యువత చేతుల్లో..

ముస్తాబాద్, మే 23: దేశ భవిష్యత్ నేటి యువత చేతుల్లో ఉందని సిరిసిల్ల రూరల్ సీఐ సదన్‌కుమార్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల దోస్తీ మీట్‌లో భాగంగా క్రీడా పోటీలను ప్రారంభించారు. ఇక్కడ ఏఎస్ఐ వెంకటరమణ, సిబ్బంది ఉన్నారు.

క్రీడాపోటీలను సద్వినియోగం చేసుకోవాలి

ఇల్లంతకుంట, మే 23: దోస్తీమీట్ క్రీడా పోటీలను గ్రామీణ ప్రాంత క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని రూరల్ సీఐ సదన్‌కుమార్ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వాలీబాల్, కబడ్డీ పోటీలను సీఐ ప్రారంభించారు. ఇక్కడ ఎస్ఐ రాజుగౌడ్, సిబ్బంది ఉన్నారు.

వీర్నపల్లిలో..

వీర్నపల్లి, మే 23: దోస్తీమీట్ మండల స్థాయి క్రీడా పోటీలను ఎస్ రమేశ్ గురువారం ప్రారంభించారు. మారుమూల ప్రాంత క్రీడాకారులు అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ సూచించారు. ఇక్కడ నేతలు మల్లేశం, రవి, అజయ్, శేఖర్, పీఈటీలు, సిబ్బంది ఉన్నారు.

చందుర్తిలో..

చందుర్తి, మే 23: మల్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో దోస్తీ మీట్-2024 క్రీడాపోటీలను ఏఎస్పీ చంద్రయ్య ప్రారంభించారు. ఇక్కడ ఎస్ఐ శ్రీకాంత్, సిబ్బంది ఉన్నారు.

గంభీరావుపేట: కేజీ టూ పీజీ మైదానంలో క్రీడాకారులకు సూచనలిస్తున్న సీఐ శ్రీనివాస్‌గౌడ్

ముస్తాబాద్: వాలీబాల్ ఆడుతున్న సీఐ సదన్‌కుమార్

ఇల్లంతకుంట: క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న సీఐ సదన్‌కుమార్, ఎస్ఐ రాజుగౌడ్

ధాన్యాన్ని త్వరగా తరలించాలి

- కలెక్టర్ అనురాగ్ జయంతి
- కొనుగోలు కేంద్రాల పరిశీలన

రుద్రంగి: కొనుగోలు కేంద్రం వద్ద రైతులతో మాట్లాడుతున్న కలెక్టర్ అనురాగ్ జయంతి

చందుర్తి/ రుద్రంగి, మే 23: కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుంచి ధాన్యాన్ని త్వరగా సేకరించి వెంటనే మిల్లులకు తరలించాలని కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను ఆదేశించారు. రుద్రంగి మండల కేంద్రంతో పాటు చందుర్తి మండలం మర్రిగడ్డ, మల్యాల గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ భీమ్యానాయక్‌తో కలిసి గురువారం ఆయన పరిశీలించారు. ఎన్ని ఎకరాల్లో సాగు చేశారు.. ఎంత దిగుబడి వచ్చింది.. వరి కాకుండా ఇతర పంటలు సాగు చేస్తున్నారా.. లేదా.. అని రైతులను కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. తర్వాత కేంద్రాల్లో వసతులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని, సేకరించిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలన్నారు. లారీల సంఖ్యను పెంచాలని, రైస్ మిల్లుల్లో అన్‌లోడింగ్ త్వరితగతిన చేయాలని ఆదేశించారు. రైతులకు ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాలశాఖ అధికారి జితేందర్‌రెడ్డి, జిల్లా పౌర సరఫరాల మేనేజర్ జితేంద్రప్రసాద్, తహసీల్దార్లు శ్రీనివాస్, శ్రీలత, రైతులు, సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

వేములవాడ రూరల్, మే 23: మర్రిపల్లి ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి (2011-12 బ్యాచ్) చదివిన విద్యార్థులంతా గురువారం ఓ ప్రైవేట్ ఫంక్షన్‌హాల్‌లో సమావేశమయ్యారు. అనంతరం అప్పటి గురువులను ఘనంగా సత్కరించారు. నాటి మధుర క్షణాలను తలచుకుంటూ స్నేహితులతో ఉత్సాహంగా గడిపారు. అనంతరం పూర్వ ఉపాధ్యాయులు ప్రతాప్‌రెడ్డి, లచ్చిరెడ్డి, ఉమామహేశ్వర్, అంజయ్య, స్వరూపారాణి, రమను సత్కరించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గంగస్వామి, వెంకటేశ్, మహేశ్, నరేశ్, రజినీకాంత్, శ్యామల, సౌందర్య, హేమలత, దివ్య, వనిత, స్వాతి, మధుశ్రీ, శ్రీలేఖ, దీపిక, మమత, తదితరులు ఉన్నారు.

అన్ని రకాల వడ్లకు బోనస్ ఇవ్వాలి

ముస్తాబాద్, మే 23: రైతన్నలు సాగు చేసే అన్ని రకాల వడ్లకు క్వింటాల్‌కి ₹500 చొప్పున బోనస్ ఇవ్వాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బొంపెల్లి సురేందర్‌రావు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ నేతలు ఎన్నికల ముందు వడ్లకు క్వింటాల్‌కి ₹500బోనస్ ఇస్తామని చెప్పి.. ఇప్పుడెమో కేవలం సన్నవడ్లకే ఇస్తామనడం సరికాదన్నారు. మాట మార్చిన కాంగ్రెస్ నాయకులను రైతులు నిలదీసే రోజులు వస్తున్నాయన్నారు. వడ్లకు ప్రభుత్వం బోనస్ ఇవ్వాల్సిందేనన్నారు. కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేసి, తడిసిన వడ్లను కూడా కొనుగోలు చేయాలన్నారు. ఇక్కడ పట్టణాధ్యక్షుడు ఎద్దండి నర్సింహారెడ్డి, తదితరులు ఉన్నారు.

నేడు పాలిసెట్

వేములవాడ రూరల్, మే 23: ప్రభుత్వ, ప్రైవేట్ పాలిటెక్నిక్ కళాశాలలో ఇంజినీరింగ్, నాన్ ఇంజినీరింగ్ కోర్సులో ప్రవేశాల కోసం నిర్వహించే పాలిసెట్ పరీక్షకు అన్ని ఏర్పాటు చేశామని జిల్లా కోఆర్డినేటర్ రాజగోపాల్ పేర్కొన్నారు. అగ్రహారం పాలిటెక్నిక్ కళాశాలలో పరీక్ష కేంద్రాలను జిల్లా పరిశీలకుడు యాదయ్యతో కలిసి పరిశీలించారు. 1,651మంది విద్యార్థులు పరీక్షకు హాజరువుతున్నారని తెలిపారు.

ఆర్థిక సాయం అందజేత

కోనరావుపేట, మే 23: వెంకట్రావుపేట గ్రామానికి చెందిన మారుపాక రాజవ్వ ఇటీవల మృతిచెందగా, బాధిత కుటుంబ సభ్యులకు గ్రామస్తులు చేయూత నందించారు. గ్రామస్తులంతా తలాకొంత జమ చేసి బాధిత కుటుంబానికి గురువారం ₹40వేలు అందించారు. ఇక్కడ మాజీ సర్పంచ్ సంతోష్, నేతలు ఉన్నారు.

తల్లి మందలించిందని..

- ఉరేసుకొని యువకుడి బలవన్మరణం

ఎల్లారెడ్డిపేట, మే 23: ఏదైనా పని చేయమని ఆ తల్లి మందలించడంతో.. మనస్తాపం చెందిన కొడుకు క్షణికావేశంలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లి గ్రామంలో గురువారం చోటు చేసుకున్నది. స్థానికులు అందించిన వివరాల ప్రకారం.. గొల్లపల్లికి చెందిన న్యాలపల్లి జ్యోతి- శ్రీనివాస్ దంపతులకు ఇద్దరు కుమారులు ఉన్నారు. రోజువారీ కూలీ పనులు చేసుకుంటున్న వారికి ₹5లక్షల వరకు అప్పులున్నాయి. చిన్న కుమారుడు తరుణ్(23) కొంతకాలం కేబుల్ ఆపరేటర్‌గా పనిచేశాడు. కొద్ది రోజుల నుంచి పని చేయకపోవడంతో తల్లి జ్యోతి అప్పులను తలుచుకుంటూ ఏదో ఒక పని చేయాలని బాధతో మందలించింది. దీంతో క్షణికావేశానికి లోనై తరుణ ఇంట్లో ఎవరూలేని సమయంలో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. జ్యోతి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రమాకాంత్ తెలిపారు.

తరుణ్ (ఫైల్)

కాంగ్రెస్ పాలనలోనే కార్మికులు గల్ఫ్‌బాట

సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ మాజీ వైస్ చైర్మన్ తీగల రవీందర్‌గౌడ్, నాయకులు

- జడ్పీ మాజీ వైస్ చైర్మన్ తీగల రవీందర్‌గౌడ్

వేములవాడ, మే 23: కాంగ్రెస్ అరవై ఏండ్ల పాలనలో సాగు, తాగునీరు లేక ఈ ప్రాంత ప్రజలు ఉపాధి కోసం గల్ఫ్‌బాట పట్టిన మాట వాస్తవం కాదా.. నేడు ఆ పార్టీ నాయకులు గల్ఫ్ కార్మికుల మీద దొంగ ప్రేమ చూపిస్తూ కాలయాపన చేస్తున్నారని జడ్పీ మాజీ వైస్ చైర్మన్ తీగల రవీందర్‌గౌడ్ ఆరోపించారు. గురువారం ఆయన వేములవాడ పట్టణంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అరవై ఏండ్ల కాంగ్రెస్ పాలనలో జరిగిన విధ్వంసంతో ఈ ప్రాంత ప్రజలు గల్ఫ్‌బాట పట్టారన్నారు. వారి హయాంలో గల్ఫ్‌లో అనుకొని సంఘటనలో శిక్ష అనుభవించిన్నప్పుడే గుర్తుకు రాని కార్మికులు.. ఇప్పుడు గుర్తుకు వస్తున్నారా.. అంటూ విమర్శించారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సాగునీరు, తాగునీరు అందుబాటులోకి తీసుకురావడంతో రైతు కుటుంబాలు వలస వెళ్లకుండా ఇక్కడే ఎవుసం చేసుకుంటున్నారన్నారు. మళ్లీ ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో రైతులు ఇబ్బందిపడుతుంటూ.. ఈ ప్రాంత మంత్రి అమెరికాకు.. ఎమ్మెల్యే దుబాయ్‌కి వెళ్లడం ఎంతవరకు సమంజసమన్నారు. నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడుతున్న చల్మెడ లక్ష్మీనరసింహారావుపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించబోమన్నారు. ప్రతి ధాన్యం గింజనూ కొనుగోలు చేసేవరకు ఆందోళనలు చేపడుతామన్నారు. ఇక్కడ నాయకులు పొలాస నరేందర్, గడ్డం హన్మాండ్లు, గంగ మహేశ్, కట్కం మల్లేశం, జోగిని శంకర్, వాసాల శ్రీనివాస్, చీటి సంధ్యారాణి, సయ్యద్‌బాబా, అంజాద్‌పాషా, రాకేశ్, మైలారం రాము, హరీష్‌గౌడ్, ఫర్వీజ్, ఆసద్ పాల్గొన్నారు.

ఆరోగ్య కార్యక్రమాలు ఆన్‌లైన్‌లో నమోదై ఉండాలి

కలెక్టరేట్, మే 23: జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను ప్రభుత్వ, ప్రైవేట్ దవాఖానలు ఆన్‌లైన్‌లో నమోదై ఉండాలని ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సంచాలకుడు డా రవీందర్‌నాయక్ పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో పీహెచ్‌సీ వైద్యాధికారులతో అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై డీఎంహెచ్‌వోతో కలిసి సమీక్షించారు. అంతకుముందు డా రవీందర్‌నాయక్ జిల్లాలోని నేరెళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి, మాట్లాడారు. అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్‌లో భాగాంగా ప్రైవేట్, ప్రభుత్వ దవాఖానలు ఆన్‌లైన్‌లో నమోదు చేసి ఉండాలన్నారు. దీనిని పర్యవేక్షించడానికి జిల్లా స్థాయిలో కలెక్టర్ అధ్యక్షుడిగా జిల్లా స్థాయిలో ఒక కమిటీ ఉంటుందని, వీటి గురించి అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులకు అవగాహన ఉండాలన్నారు. ఫైర్ సేఫ్టీ, వేస్ట్ మెనేజ్‌మెంట్ అమలు చేయడంలో అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో సుమన్‌మోహన్ రావు, డీడీఎంహెచ్‌వో రజిత, డీపీవో ఉమాదేవి, నాయిమ్ జాన్, శ్రీనివాస్, రాజ్‌కుమార్, డీడీఎం కార్తీక్, హెచ్ఈ బాలయ్య, సురేశ్, లింగం, పీహెచ్‌సీ వైద్యాధికారులు పాల్గొన్నారు.

ట్రెయినీ ఏఎస్‌వోల పర్యటన

ఎల్లారెడ్డిపేట/ముస్తాబాద్, మే 23: స్టడీ టూర్‌లో భాగంగా ట్రెయినీ ఏఎస్‌వోలు బొప్పాపూర్‌లో గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా ఏఎంసీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన విలేజ్ మ్యాప్‌ను పరిశీలించారు. అనంతరం రైతు వేదికలో పలు శాఖలకు సంబంధించిన నిపుణులతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు తీరుపై వివరాలు సేకరించారు. ఇక్కడ ట్రెయినీ ఏఎస్‌వోలు దేవేశ్, సూరజ్‌మీనా, శాశ్వత్ దూబే, సచిన్‌కుమార్, శుభం శ్రీవాత్సవ్ ఉన్నారు. అలాగే ముస్తాబాద్ మండలం నామాపూర్ అసిస్టెంట్ స్టాటిస్టికల్ ట్రెయినీ అధికారులు పర్యటించారు. గ్రామంలోని కార్యాలయాలను పరిశీలిస్తున్నారు. ఇక్కడ శిక్షణాధికారులు ఉదయ్‌కుమార్, గంగానే, సాగర్, తివారి, ప్రియ, కార్యదర్శి సౌజన్య ఉన్నారు.

ఇసుక తీస్తే సహించేదిలేదు

కోనరావుపేట, మే 23: మూలవాగులోంచి ఇసుకను తీస్తే సహించేదిలేదని మామిడిపల్లి రైతులు హెచ్చరించారు. ఈ మేరకు బుధవారం మామిడిపల్లిలో ఇసుక రీచ్‌ను అడ్డుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ, కొన్ని నెలలుగా ఇసుక రీచ్‌ను నిర్వహించడం ద్వారా తమకు తిప్పలు తప్పడం లేదని వాపోయారు. ఇష్టారీతిన ఇసుక తీయడంతో భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

నేటి నుంచి ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు

రాజన్న సిరిసిల్ల, మే 23 (నమస్తే తెలంగాణ): ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు శుక్రవారం నుంచి ప్రారంభంకానున్నాయి. ఈ నెల 24నుంచి జూన్ ఒకటో తేదీ వరకు నిర్వహించనున్న ఈ పరీక్షల కోసం అధికారులు ఏర్పాట్లన్నీ పూర్తి చేశారు. ఫస్టియర్‌లో 2,222మంది, సెకండియర్‌లో 1,412 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. వీరి కోసం జిల్లా వ్యాప్తంగా 14కేంద్రాలను ఏర్పాటు చేశారు. 14మంది డిపార్ట్‌మెంటల్ అధికారులు, 14మంది అదనపు చీఫ్ సూపరింటెండెంట్లు, నలుగురు ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, ఇద్దరు డీఈసీలు, ఇద్దరు కస్టోడీయన్స్ నియమించారు.

పరీక్షా కేంద్రాలివే..

ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల కోసం జిల్లా వ్యాప్తంగా 14 కేంద్రాలను ఏర్పాటు చేశారు. సిరిసిల్ల పట్టణంతో పాటు కోనరావుపేట, ఇల్లంతకుంట, వేములవాడ, చందుర్తి, గంభీరావుపేట, ముస్తాబాద్, ఎల్లారెడ్డిపేట మండల కేంద్రాల్లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలతోపాటు వేములవాడ పట్టణంలోని వివేకానంద జూనియర్ కళాశాల, సిరిసిల్లలోని సెస్ ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలికలు), డీఎస్ డబ్ల్యూఆర్ఎస్ జూనియర్ కళాశాల బద్దెనపల్లి, సాయి శ్రీ జూనియర్ కళాశాల, గొల్లపల్లిలోని రాచర్ల జూనియర్ కళాశాలలో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి మోహన్ తెలిపారు.

అగ్రహారం డిగ్రీ కళాశాలలో చేరండి

అగ్రహారం కళాశాలలో చేరాలని ప్రచారం చేస్తున్న అధ్యాపకులు

వేములవాడ, మే 23: అత్యుత్తమ ఫలితాల కోసం అగ్రహారంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరాలని కోరుతూ వైస్ ప్రిన్సిపాల్ తిరుకోవెల శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. గురువారం వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రైవేట్ జూనియర్ కళాశాల, చందుర్తిలో ఇంటర్మీడియట్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇంటర్ పూర్తయిన విద్యార్థులు అగ్రహారంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరాలన్నారు. కళాశాలలో అన్ని వసతులతో పాటు అనుభవంతో కూడిన అధ్యాపక బృందం ఉందన్నారు. కంప్యూటర్ ల్యాబ్, డిజిటల్ గ్రంథాలయం, విశాలమైన వసతి, క్రీడా మైదానం అందుబాటులో ఉన్నట్లు చెప్పారు. ఇక్కడ నీలం శ్రీనివాసులు, నారాయణ, తదితరులు ఉన్నారు.

చీటింగ్ కేసులో ఒకరి అరెస్ట్

తెలంగాణ చౌక్, మే 23: నకిలీ డాక్యుమెంట్ సృష్టించి హద్దులు చూపకుండా రిజిస్ట్రేషన్ చేసి చీటింగ్‌కు పాల్పడిన ఒకరిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు డీఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటన ద్వారా వెల్లడించారు. సిరిసిల్ల పట్టణంలోని సంజీవయ్యనగర్‌కు చెందిన రాగుల రాములు పదేండ్ల క్రితం పద్మనగర్‌లోని సర్వే నంబర్ (960/బీ)లో 363చదరపు గజాల భూమిని ఎల్లారెడ్డిపేటకు చెందిన ఉప్పుల నారాయణకు విక్రయించాడు. సదరు భూమి హద్దులు చూపించాలని నారాయణ కోరగా రాములు తప్పించుకొని తిరుగుతున్నాడు. అనుమానం వచ్చి ఆన్‌లైన్‌లో చూడగా, సదరు భూమి ప్రభుత్వానిది కావడంతో, మోసపోయినట్లు గ్రహించిన నారాయణ ఠాణాలో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు రాములుపై చీటింగ్ కేసు నమోదు చేసినట్లు డీఎస్పీ వెల్లడించారు.

బెదిరింపులకు గురిచేయడంతో..

వేములవాడ రూరల్, మే 23: ముస్తాబాద్ మండలం ఆవునూర్ గ్రామానికి చెందిన మంత్రి రఘు కోనరావుపేట మండల కేంద్రంలో భూమి ఉన్నట్లు నకిలీ డాక్యుమెంట్ సృష్టించాడు. ఈ క్రమంలో వేములవాడ రూరల్ మండలం మల్లారం గ్రామానికి చెందిన కొంపల్లి విజయ వద్ద రూ.20లక్షలు తీసుకొని హద్దులు చూపడంలేదు. ఇదేంటని ప్రశ్నిస్తే.. తాను మాజీ నక్సలైట్ అని.. మరోసారి డబ్బులు అడిగితే చంపివేస్తానని బెదిరించాడు. భూమి విక్రయించిన రఘుతో పాటు ఇందుకు సహకరించిన ఇనుగంటి శ్రావణ్‌రావుపై విజయ ఠాణాలో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు ఇద్దరిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని వేములవాడ డీఎస్పీ నాగేంద్రాచారి తెలిపారు.

రాకేశ్‌రెడ్డిని గెలిపించండి

జనగామలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ముస్తాబాద్, మే 23:వరంగల్-ఖమ్మం-నల్లగొండ పట్టభద్రులకు ప్రతినిధిగా పేదల కోసం పని చేసే నాయకుడు, బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డి గెలిపించుకోవాలని రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అక్కరాజు శ్రీనివాస్ పట్టభద్రులను కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా వివిధ గ్రామాల నాయకులు జనగామ జిల్లా కేంద్రంలోని 11, 12 వార్డుల్లో ఉన్న పట్టభద్రులను ఓట్లు అభ్యర్థించారు. ప్రచారంలో ముస్తాబాద్ మ